ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
ఆదివారం, 20 ఏప్రిల్ 2025

పేదలకు ఇక సన్నబియ్యం
కొనే బాధలేదు



రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో గుడిబండ రాజారావు ఇంటిలో సన్నబియ్యంతో భోజనం చేస్తున్న మంత్రి తుమ్మల

- గత ప్రభుత్వంలో పేదల నోట్లో మన్ను
- అందుకే వారి కోసం కాంగ్రెస్ సర్కార్ సన్నబియ్యం పథకం
- దేశంలో సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రఘునాథపాలెం మండలంలో విస్తృత పర్యటన
- బూడిదంపాడులో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం

ఖమ్మం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలో నిరుపేదలకు ఇకపై సన్నబియ్యం కొనుగోలు చేసే బాధ లేదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేదల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. గతంలో రేషన్‌బియ్యాన్ని కిలో రూ.10నుంచి రూ.13లకు కొనుగోలు చేసి వాటిని రీసైక్లింగ్ చేసి బియ్యం మాఫియా లాభపడిందన్నారు. పేదల నోట్లో మన్ను కొట్టి నోట్ల కట్టలతో మాఫియా లాభపడిందన్నారు. ఈ పరిస్థితిని గుర్తించి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. రఘునాథపాలెం మండలం బూడిదెంపాడులో సన్నబియ్యం లబ్ధిదారుడైన నిరుపేద గుడిబండ్ల రాజారావు ఇంట్లో శనివారం ఖమ్మం ఇన్‌చార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం సీపీ సునీల్‌దత్‌తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తమకు భోజనం ఏర్పాటు చేసిన రాజారావుతో మాట్లాడి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తమది నిరుపేద కుటుంబమని, తమకు ఇల్లు కూడా లేదని, ఇల్లు మంజూరు చేయాలని రాజారావు కోరాడు. దాంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్టు మంత్రి తుమ్మల ప్రకటించారు. అనంతరం ఆయన విలేకరులతో (మిగతా 3వ పేజీలో)

మైనర్ డ్రైవింగ్.. తల్లిదండ్రులకు జరిమానా

- బైక్‌లు ఇచ్చిన ఎనిమిది మందికి రూ.1,000 ఫైన్
- తీర్పు చెప్పిన ఖమ్మం నాలుగో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్

ఖమ్మం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇన్నాళ్లు మైనర్లు బైక్‌లు నడిపితే మహా అయితే స్టేషన్‌కు వెళ్లి ఫైన్ చెల్లించి బైక్ తీసుకెళ్లేవారు. కానీ ఖమ్మం పోలీసులు, న్యాయాధికారులు దీనికి చెక్ పెట్టారు. గతంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే వారికి స్టేషన్ లోనే జరిమానా విధించి పంపించేవారు. కానీ తాజాగా ఖమ్మం జిల్లా పోలీసులు తొలి సారి మైనర్లకు వాహనాలిచ్చిన తల్లిదండ్రుల పేర్లను చార్జిషీట్లో (మిగతా 3వ పేజీలో)

కాసుల మత్తులో
కక్కుర్తి వైద్యం

- కనీస నిబంధనలు పాటించని అనేక ప్రైవేటు ఆస్పత్రులు
- అవసరం లేకపోయినా పరీక్షలు
- రోజుల తరబడి ఇన్‌పేషెంట్లుగా ఉంచుకొని బిల్లు వసూలు
- వెల్లువలా ఫిర్యాదులు
- పట్టించుకోని వైద్యాధికారులు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇలా పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యసేవలు గాడితప్పుతున్నాయి. ఆస్పత్రి వృత్తి సేవాభావంతో స్వీకరించి చేయాల్సిన కొందరు కేవలం డబ్బులే పరమావధిగా రోగులను ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు ఇటీవల జిల్లాలో అనేకం జరుగుతున్నాయి. శస్త్రచికిత్సలు వికటించి మృత్యువాత పడుతున్న ఘటనల్లో చాలా వరకు సరైన వైద్యం అందకే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నింటినీ (మిగతా 3వ పేజీలో)

సీఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలు 3

- ఖమ్మం నగరంలో 10 ఆస్పత్రుల మూసివేత
- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి



చిత్రజ్యోతి
★ SINCE 1965 ★



ఆ లోటును భర్తీ చేస్తుంది

- మోహనకృష్ణ ఇంద్రగంటి

'అష్టాచెమ్మ', 'గోల్కొండ హైస్కూల్', 'సమ్మోహనం' వంటి చిత్రాలతో సెన్సిబుల్ దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు మోహనకృష్ణ ఇంద్రగంటి. ఆయన తెరకెక్కించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూప కొడవాయూర్ ప్రధాన పాత్రల్లో నటించారు. శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించారు. ఈ నెల 25న సినిమా విడుదలవుతోన్న సందర్భంగా మోహనకృష్ణ మీడియాతో ముచ్చటించారు. "ఒకప్పటితో పోల్చితో తెలుగులో పూర్తి స్థాయి కామెడీ చిత్రాల సంఖ్య తగ్గిపోయింది. ఆ లోటును భర్తీ చేస్తుందీ చిత్రం. కథానాయకుడి పాత్రకు ఎవరు సరిపోతారా అని వెతికే క్రమంలో, ప్రియదర్శి నటించిన 'బలగం'తో పాటు ఆయన చేసిన మరికొన్ని చిత్రాలు చూశా. ఈ కథకు ఆయనే సరిపోతారనిపించింది. ఇందులో పాత్రలన్నీ కొత్తగా ఉంటాయి. కేవలం థియేటర్లో చూసి ఆనందించడమే కాకుండా.. కొన్ని రోజుల పాటు మాట్లాడుకునేలా ఉంటుందీ సినిమా. అన్ని వర్గాలను మెప్పించే ఈ చిత్రం, కాసేపు మీ కష్టాలన్నింటినీ మర్చిపోయేలా చేస్తుంది. జాతకాలను అతిగా నమ్మే ఓ యువకుడి జీవితంలో జరిగిన ఆసక్తికరమైన సంఘటనలే చిత్రకథాంశం. నమ్మకం మూఢనమ్మకంగా మారి, ఇతరుల్ని ఇబ్బందిపెట్టకూడదనే సందేశాన్ని వినోదాత్మకంగా అందిస్తుంది. సినిమాలో కడుపుబ్బా నవ్వుకునే వినోదంతో పాటు ఓ క్రైమ్ ఎలిమెంట్ ఉంటుంది. అది చాలా ఆసక్తికరంగా ఉంటుంది. దర్శకుడిగా ఈ సినిమా నాకు చాలా సంతృప్తిని ఇచ్చింది. ఇప్పుడు ప్రేక్షకుల అటెన్షన్ స్పాన్ తగ్గిపోయింది. వారు థియేటర్లో మొబైల్ తీయకుండా ఉంచగల స్థాయిలో సినిమాలు తీయడం దర్శకులు నేర్చుకోవాలి" అని చెప్పారు.




ఎన్ని అబద్ధాలు చెప్పినా మా సినిమా గెలుస్తుంది

విజయశాంతి

"అర్జున్ సన్నాఫ్ వైజయంతి' సినిమాను హిట్ చేసిన ప్రేక్షకులకు పాదాభివందనాలు. క్లైమాక్స్ కోసం కల్యాణ్‌బాబు తీసుకున్న రిస్క్ వల్లే సినిమా ఇంత గొప్పగా వచ్చింది. సినిమాకు నెగెటివ్ ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదు. దుష్ప్రచారం చేసేవారు దయచేసి మైండ్‌సెట్‌ను మార్చుకోండి. వారు సినిమా బాగాలేదని ఎన్ని అబద్ధాలు చెప్పినా, చివరికి మా సినిమానే గెలుస్తుంది. కోట్లు ఖర్చు పెట్టి తీసిన సినిమాను బ్రతకనివ్వండి. మనస్ఫూర్తిగా సినిమాను దీవించడం నేర్చుకోండి" అని నటి విజయశాంతి అన్నారు. కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవలె విడుదలైంది. సక్సెస్ మీట్‌లో కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "కమర్షియల్ సినిమాలోనూ కొత్తదనం ఉంటేనే ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. ఈ విషయంలో దర్శకుడు ప్రదీప్ ప్రేక్షకుల అంచనాలను అందుకున్నాడు" అని చెప్పారు.















విద్యార్థులతో కళాశాల చైర్మన్ ప్రసాద్

జేఈఈ మెయిన్‌లో న్యూవిజన్ విజయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని 'న్యూవిజన్' కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ సీహెచ్‌జీకే ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్‌లు తెలిపారు. ఓపెన్ కేటగిరిలో అజ్మీరా రోషిక్ మణిదీప్ 1765, పేరాల ప్రణవ్ 1,784వ ర్యాంకు సాధించారని అన్నారు. వివిధ కేటగిరీల్లో అజ్మీరా రోషక్ 5, బి.వేణు 74, శ్యామ్ 147, బి.పీయుష్‌వర్ధన్ రాథోడ్ 231, బి.చరణ్ 472, స్వర్ణ మనస్విక్ 523, ఆర్.కౌశిక్ 623, సిహెచ్. సాయికృష్ణ 950, జి.చరణ్ నాయక్ 1,099, జి.కార్తిక్ సాయి 1,209, ఆర్. షణ్ముఖప్రియ 1,210, పి.సాంచో 1,232, పి.యశస్విని 1,423, సీహెచ్.శ్రీహాస్ 1,562, పి.రోహిత్ 1,698, కె.మధురహాసిని 1,765, బి.వంశీ 2,157, బి.యశ్వంత్ 2,206, టి.మోహన్‌రెడ్డి 2,207, బి.శివనాగచైతన్య 2,281, వి.ఆశిష్ 2,489, బి.ధన్‌తేజ 2,489, యం.చరణ్ వెంకట్ 2,518, బి.సిద్దార్థ్ 2,660, వి.బృహత్‌సేన 2,737, బి.వివేక్‌రామ్ 3,038, ఆర్.గుణదీప్ 3,232, పి.చేతన్ చంద్ర 3,455, టి.బ్రాహ్మణి 3,571, సిహెచ్.శ్రీరామ్ 3,685, పి.ఠాగోర్ 3,694, ఎ.సేవానాథ్ 3,909, యం.విశ్వక్ 4,724, యన్.చరిత్‌బాలనందన్ 4,905 వంటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. వివిధ కేటగిరీలలో 1000లోపు 10 ర్యాంకులు, 5వేల లోపు 37 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ ఐఐటీ, అడ్వాన్స్, నీట్ పరీక్షల్లో తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులను కళాశాల చైర్మన్, అకాడమిక్ డైరెక్టర్, సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ గోపీచంద్, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మాచారి, శ్రీనివాసరావు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంజనీర్‌గా స్థిరపడాలని... : అజ్మీరా రోషిక్ మణిదీప్



మెయిన్‌లో కేటగిరి ర్యాంకులో ఆల్ ఇండియా 5వ ర్యాంకు, ఓపెన్ కేటగిరిలో 1765వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది. రానున్న రోజుల్లో ఇంజనీర్‌గా స్థిరపడాలని ఉంది. నగరానికి చెందిన రోషిక్ తల్లిదండ్రులు బాలాజీ, నీలాబాయ్. తండ్రి బాలాజీ అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేస్తున్నారు. టెన్త్‌లో 9.7 జీపీఏ సాధించా.



విద్యార్థులతో కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

జేఈఈ ఫలితాల్లో శ్రీచైతన్య జయకేతనం

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. ఓపెన్ కేటగిరిలో 666 తోపాటు 27, 41, 45, 100, 133, 258 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన జశ్వంత్‌రామ్ 27, ప్రసాద్ 41, శృతి 45, కుశాల్ 100, ఐ.అను 133, సిద్ధార్థ 258, అఖిల్ 513, సాయికుమార్ 579, జి.రాహుల్ 714, వి.ప్రణతి 816, ఎస్‌వి. వీరబ్రహ్మం 833, జి.హరీష్ 841, వై.జగదీష్ 920, ఏ.గోవర్ధన్ 1,083, ఎం.ఆకాష్ 1,326, టి.జీవన్ 1,344, ఎల్.తరుణ్ 1,350, డి.అరుణ్ 1,398, బి.వెన్నెల 1,460 వంటి ర్యాంకులతో జయకేతనం ఎగురవేశారన్నారు. 99 పర్సంటైల్‌తో 19 మంది, 500లోపు 6, 1000లోపు 13, 2000 లోపు 22, 5000లోపు 100 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మెన్, డైరెక్టర్లు మాట్లాడుతూ మారుతున్న పరీక్ష విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసి తులనాత్మకత విద్యా ప్రమాణాలతో బోధనను అందిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, సీహెచ్ చేతన్ మాధుర్ వర్మ, సీహెచ్ బ్రహ్మం తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడాలని ఉంది : జశ్వంత్‌రామ్



జేఈఈ మెయిన్ ఫలితాలలో కేటగిరిలో 27వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన హెచ్.జశ్వంత్‌రామ్ పదోతరగతి వాణి విద్యాలయంలో చదివి 10 జీపీఏ సాధించాడు. తల్లిదండ్రులు రాంబాబు, కిరణ్మయి. ఇద్దరు ఉపాధ్యాయులు. ఈ ర్యాంకు రావటానికి నన్ను ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు కృతజ్ఞతలు.



విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

జేఈఈ ఫలితాల్లో కృష్ణవేణి ఐఐటీ, మెడికల్ అకాడమి విజయదుందుభి

ఖమ్మం ఖానాపురంహవేలి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి) జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నగరంలోని కృష్ణవేణి ఐఐటీ మెడికల్ అకాడమి విజయదుందుభి మోగించిందని కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావులు తెలిపారు. కళాశాలకు చెందిన బి.సంపత్ 62, బి.బాలాజీ 119, సీహెచ్ త్రిపుర 288, పి.మణిచంద్రసాయి 572, పి.నాగరాజు 1082, ఏ.శ్రీవెంకటసాయి కృష్ణ 1499, టి.దినేష్ 1550, జి.పాల్ జాషువా 1882, బి.పూజిత 1891, బి.మహేశ్వరి 2393, బి.రాహుల్ 2782, జి.సాహిత్ 2818, బి.స్ఫూర్తి 3058, బి.భానుప్రసాద్ 4004, బి.రామకృష్ణ 4227, జె.శివచేతన్ 4240, డి.రాజేశ్వరి 4261, ఎల్.సాయి 4365, బి.చక్రవర్తి 4390, బి.కృష్ణప్రసాద్ 4441, పి.ప్రవీణ్‌కుమార్ 4587, ఏ.ఉమేశ్ 4607, డి.రాకేష్ 4810, జి.వినీత 4898 వంటి ర్యాంకులు సాధించారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గుర్రం రామచంద్రయ్య, డీన్ ఏలూరి వంశీ కృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈ ఫలితాల్లో రెజోనెన్స్ విజయభేరి



ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో నగరంలోని రెజోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారని కళాశాల డైరెక్టర్లు ఆర్‌వి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావులు తెలిపారు. వివిధ కేటగిరీలులో కళాశాలకు చెందిన ఐ.కార్తికేయ 57, పి.సాయికిరణ్ 1060, పి.వంషీ 1120, ఎం. కృష్ణ చైతన్య 1381, బి. హర్షవర్ధన్ 1386 , మణికుమార్ 2037, భార్గవ్ రామ్ 3012, జి. దివ్యతేజ 5237, బి. వెంకటకృష్ణప్రసాద్ 7595, అభినాయక్ 8836, కె. ధాన్యదీప్ 9474, డి. అనిల్ 9799, బి. దివ్యశ్రీ 9844, డి విశాల్ 9988, బి. సాయిచైతన్య 12480, పి. తరుణ్ రెడ్డి 13089 వంటి ర్యాంకులు సాదించారని తెలిపారు. 122 మందికి పైగా అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాదించారన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాదించటానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధన అనుభవం కలిగిన మేనేజ్‌మెంటే కారణం అన్నారు. రానున్న జాతీయ, రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలల్లో మరెన్నో విజయాలు సాదిస్తామన్నారు అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్‌లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఖానాపురం హవేలి, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): శనివారం విడుదలైన జేఈఈ మెయిన్ ఫలితాల్లో నగరంలోని హార్వెస్ట్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాలో అగ్రగామిగా నిలిచారని విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో కేటగిరి ర్యాంక్ 17తో పాటు జిల్లా ప్రథమ, తృతీయ స్థానాలు సాధించారని తెలిపారు. కళాశాలకు చెందిన బి. సాయిచరణ్ జనరల్ (ఈడబ్ల్యూఎస్)లో జాతీయ స్థాయి 17వ ర్యాంక్, బి.సిద్దార్థ్ 297 కేటగిరి ర్యాంక్, ఎస్. రాఘవేంద్ర నవనీత్ 2,704, డి.శ్రీనివాస్ గౌతమ్ రెడ్డి 1046 కేటగిరి ర్యాంక్, నాగ యశ్వంత్ 1458 కేటగిరి ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి మాట్లాడుతూ 40 శాతం విద్యార్థులు అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించటం అభినందనీయమన్నారు. గణితంలో 98.986 పర్సంటైల్, భౌతిక శాస్త్రంలో 100 శాతం పర్సంటైల్, రసాయన శాస్త్రంలో 100 శాతం పర్సంటైల్ సాధించారన్నారు. 28 మందికి 10వేల లోపు ర్యాంకులు రావటం అభినందనీయమన్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్



సైంటిస్ట్‌గా స్థిరపడాలని ఉంది : సాయి చరణ్

జేఈఈ మెయిన్ ఫలితాల్లో ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో 17వ ర్యాంకు సాధించటం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ర్యాంకు రావటానికి కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంది.మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన బ్రహ్మదేవర సాయిచరణ్ పదోతరగతి దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాలలో చదివివాడు. ఇంటర్మీడియట్ ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ జూనియర్ కళాశాలలో చదివాడు. తల్లిదండ్రులు అనిల్‌కుమార్, కల్పన. వారి గ్రామం కుమ్మరికుంట్లలో చిన్న కిరాణా షాపు నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సాయిచరణ్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం ప్రణాళికబద్ధంగా సిలబస్ చెప్పి ప్రతి రోజు పరీక్షలు నిర్వహించటం వల్లే నేడు నాకు ఈ ర్యాంకు రావటం జరిగిందన్నాడు. నన్ను ప్రోత్సహించిన కళాశాల కరస్పాండెంట్ రవిమారుత్, ప్రిన్సిపాల్ పార్వతీరెడ్డి, అధ్యాపక బృందానికి పేరేపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నా.

పేదలకు ఇక సన్నబియ్యం కొనే బాధలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ దేశంలో పేదలకు రేషన్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. గత ప్రభుత్వంలో బియ్యం మాఫియా రేషన్‌బియాన్ని కిలో రూ.10నుంచి రూ.13లకు పేదలనుంచి కొనుగోలు చేసి సొమ్ము చేసుకుందన్నారు. పేదలు కూడా దొడ్డు బియ్యం తినలేక వాటిని అమ్ముకొని తమకష్టంతో సన్నబియ్యం కొనుక్కునేవారన్నారు. గతంలో రైతులు కూడా అధిక దిగుబడుల కోసం దొడ్డు రకం ధాన్యం పండించడంతో అదే బియ్యాన్ని రైతులకు కూడా ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంపన్నులు తింటున్న సన్నబియ్యాన్ని పేదలు కూడా తినాలనే ఉద్దేశ్యంతో రైతులకు క్వింటాకు రూ. 500బోనస్ ఇచ్చి మరీ సన్నధాన్యం సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గతంలో సన్నరకాల సాగు 20శాతం ఉండగా రైతులకు బోనస్ ఇవ్వడం వల్ల ఇప్పుడు వానాకాలంలో 60శాతం, యాసంగిలో 80శాతం సన్నధాన్యం సాగయ్యిందన్నారు. రాబోయే రోజుల్లో సన్నరకాల సాగు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. సన్న బియ్యం పథకంతో రైతులకు బోనస్‌తో గిట్టుబాటు ధర లభించడంతో పాటు పేదలకు ఆహారభద్రత లభిస్తుందన్నారు. ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తోందన్నారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పేదలు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. భోజన అనంతరం తనకు భోజనం ఏర్పాటు చేసిన రాజారావు దంపతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన వస్త్రాలు అందించారు. అంతకుముందు రఘునాథపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు.

మూడు నెలల్లో రైతు బజార్

రఘునాథపాలెం మండలంలో కూరగాయలు పండించే రైతుల సౌకర్యం కోసం మూడునెలల్లో రైతుబజార్ నిర్మాణం పూర్తిచేసి ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

మంచుకొండలో సింజెంటా బహుళజాతి కంపెనీ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద నిర్మిస్తున్న రైతుబజార్ పనులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు సదుపాయాలకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ సింజెంటా వంటి అంతర్జాతీయ కంపెనీ రైతుల సంక్షేమంకోసం మంచుకొండలో రైతుబజార్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మరికొన్నిచోట్ల కూడా కంపెనీ ద్వారా రైతుబజార్లు ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. సింజెంటా కంపెనీ ప్రతినిధి వైద్యనాథం మాట్లాడుతూ తమ కంపెనీ తరుపున దేశంలో 21 రైతుబజార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జులై 23న మంచుకొండ రైతుబజార్‌ను మంత్రి తుమ్మల చేతులమీదుగా ప్రారంభిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జడ్పీసీఈవో దీక్షా రైనా, డీఎంహెచ్‌వో కళావతిబాయి, ఆర్‌అండ్‌బీ ఎస్ఈ యుగంధర్, జేడీఏ పుల్లయ్య, మార్కెటింగ్ అధికారి అలీమ్, ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు, మాజీఏఎంసీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలు

- ఖమ్మం నగరంలో 10 ఆస్పత్రుల మూసివేత
- ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి



ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): చికిత్సలు చేయించుకోకుండానే నకిలీ బిల్లులు సృష్టించి ముఖ్యమంత్రి సహాయని నిధి నుంచి నిధులను కాజేసిన వ్యవహారంలో ఖమ్మం నగరంలో 10 ఆసుపత్రులను సీజ్ చేసినట్లు ఖమ్మం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి తెలిపారు. ఈమేరకు శనివారం ఆమె విడుదల చేసిన ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. రాష్ట్ర విజిలెన్స్ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ రాష్ట్ర అధికారుల బృందం చేసిన తనిఖీల్లో పలు ఆస్పత్రుల్లో సీఎంఆర్ఎఫ్ బిల్లుల జారీలో అవకతవకలకు పాల్పడినట్లు తేలిందన్నారు. వారి తనిఖీల ఆధారంగా మొత్తం పది ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ రద్దుచేసి తక్షణమే మూసివేయాలని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిపారు. అనుమతులు రద్దయిన ఆస్పత్రుల్లో శ్రీవినాయక ఆస్పత్రి, శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, ఆరెంజ్ హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, మేఘశ్రీ హాస్పిటల్, డాక్టర్ జే.ఆర్. ప్రసాద్ హాస్పిటల్, గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఉన్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు.

కాసుల మత్తులో కక్కుర్తి వైద్యం

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షించాల్సిన వైద్య ఆరోగ్యశాఖ ఫిర్యాదులు వస్తేగానీ స్పందించలేని స్థితిలో ఉంది. మరోవైపు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోకున్నా వైద్యం చేసినట్లు తప్పుడు బిల్లులు సృష్టించి సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) నిధులు కాజేసిన ఆస్పత్రులు వ్యవహారం వెలుగులోకి వచ్చాయి. సీఎంవో కార్యాలయంలో ఆయా ఆస్పత్రుల బిల్లులపై వచ్చిన అనుమానంతో లోతుగా విచారించగా నగరంలోని 10ఆసుపత్రులను వచ్చిన బిల్లులు నకిలీవని తేలిపోయింది. దీంతో ఆయా ఆస్పత్రుల అనుమతులు రద్దు చేయాలని, ఆస్పత్రులను సీజ్ చేయాలంటూ ఏకంగా రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

కాసుల కోసం కాని పనులు..

నగరంలోని అనేక ఆస్పత్రులు కాసులకోసం అడ్డగోలు పనులు చేస్తున్నాయి. గతేడాది భ్రూణ హత్యలకు పాల్పడుతూ సుగుణ ఆస్పత్రి వైద్యులు ఏకంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల తనిఖీల్లో దొరికిపోయారు. దీంతో అనుమతులు రద్దు చేసినా అడ్డదారిలో కొత్తపేరుతో మళ్లీ అనుమతులు తెచ్చుకున్నారు. మరో ఘటనలో చిన్నచిన్న స్కానర్లను కొనుగోలు చేసి ఏకంగా ఇళ్ల వద్దకే వెళ్లి స్కానింగ్ చేసి ఆడపిల్లలైతే కడుపులోనే కరగదీస్తున్న దారుణ సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవలే ఓ ఆస్పత్రిలో వైద్యులు మహిళా రోగి పట్ల ఆపరేషన్ థియేటర్‌లో అసభ్యంగా, వెకిలిగా ప్రవర్తించడంతో ఆ మహిళా రోగి భయపడి అప్పటికప్పుడే ఇంటికి వెళ్లిపోయిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రుల్లో లిఫ్టులు, ఇతరత్రా నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇటీవలే ఓ మహిళ లిఫ్ట్ ప్రమాదంలో ప్రాణాన్ని కోల్పోయింది. అంతేకాదు ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆపరేషన్లు వికటించి మరణించే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతూనే ఉన్నాయి. అవసరం ఉన్నా లేకున్నా పరీక్షల పేరుతో భయపెట్టి దండుకోవడం, రోజుల తరబడి ఆస్పత్రుల్లో ఉంచుకుని ఫీజులు వసూలు చేయడం పరిపాటిగా మారింది.

జిల్లా వ్యాప్తంగా 540 వరకు ప్రైవేటు ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో ఖమ్మం నగరంలోనే 260వరకు ఉన్నాయి. వీటిలో కొన్ని ఆస్పత్రులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి ఉంది. చాలా వరకు రెన్యువల్ కావాల్సినవి ఉండగా.. మరికొన్ని కొత్తవి. వీటిలో అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకున్నా పరిశీలనలో సరైన నిబంధనలు పాటించడంలేదని తెలుస్తోంది. ఆస్పత్రుల్లో వైద్యుల బోర్డులు ఉంటాయి. కానీ వారు అందుబాటులో ఉండరు. ఆపరేషన్ చేయాలంటూ ఒక రోజు ముందుగా సమాచారం ఇస్తే ఆ వైద్యులు ఆ ఆసుపత్రికి వచ్చి ఆపరేషన్ నిర్వహించి తన కమీషన్ తీసుకుని వెళ్తున్నారు. అలాంటి ఆస్పత్రులే నగరంలో ఎక్కువగా ఉన్నాయి.

ఇష్టారాజ్యంగా ఫీజులు

ప్రభుత్వ అనుమతి పొందిన ఆస్పత్రిలో చికిత్సలు అందించే వైద్యుల వివరాలు, ఓపీ సేవలకు, శస్త్రచికిత్సల ఫీజుల వివరాలు బోర్డులు పెట్టాలి. అలాగే ఆస్పత్రికి అనుబంధంగా ఉన్న ల్యాబుల్లో నిర్వహించే పరీక్షలు, వాటి ఫీజుల వివరాలు పేర్కొనాలి. కొన్ని ఆస్పత్రుల్లో బోర్డుపై ఒక వైద్యుడి పేరుంటే మరొకరు వచ్చి వైద్యం చేస్తారు. ఆపరేషన్ల, చికిత్సల ఫీజుల వివరా లు ఉండవు. నగరంలో వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి, అసవరం లేకపోయినా కొన్ని ఆస్పత్రుల్లో రక్త, మూత్ర పరీక్షలు, స్కానింగ్‌ల పేరిట వేలల్లో బిల్లులు వసూలు చేస్తున్నారు. గతంలో వీటి పై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అం దడంతో తనిఖీలు చేసి, ఒకటిరెండు కేంద్రాలను సీజ్ చేశారు. ఆ తర్వాత మళ్లీ అంతా మామూలే అయ్యింది. ఇలాంటి ప్రైవేటు ఆస్పత్రుల దందాలపై అనేక ఫిర్యాదులు వస్తు న్నా వైద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోవట్లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనుమతులు లేని ఆస్పత్రులపై దాడులు

డాక్టర్ కళావతిబాయి, జిల్లా వైద్యాధికారి

జిల్లాలో అనుమతులు లేని ఆస్పత్రులపై దాడులు నిర్వహిస్తూనే ఉన్నాం. ఎక్కడైనా ఆస్పత్రుల్లో రోగులు ఇబ్బంది పడితే తమకు సమాచారాన్ని అందిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ఆస్పత్రులు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. తెలంగాణ అల్లోపతి రిజిస్ట్రేషన్ యాక్టు ప్రకారం ప్రతి ఆస్పత్రి అనుమతులు పొందాల్సి ఉంది.

మైనర్ డ్రైవింగ్.. తల్లిదండ్రులకు జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

చేర్చి కోర్టుకు నివేదించగా ఆయా వాహనాలు నడిపిన తల్లిదండ్రులకు జరిమానా విధిస్తూ ఖమ్మం నాలుగో జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పు వచ్చింది. వారం రోజుల క్రితం ఖమ్మం నగరంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మొత్తం 15మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిలో ఇప్పటివరకు ఎనిమిదిమంది మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు ఆయా వాహనాలను సీజ్ చేశారు. అనంతరం వారిపై చార్జిషీట్లు దాఖలు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన ఖమ్మం నాలుగో అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్(స్పెషల్ మొబైల్) సదరు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ మైనర్లు ఎవరూ వాహనాలు నడపొద్దన్నారు. ఎవరైనా వాహనం నడుపుతూ పట్టుబడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు.



కొత్తగూడెంలో రన్‌ఫర్ జీసస్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, ఏప్రిల్19 (ఆంధ్రజ్యోతి): క్రైస్తవులు అందరూ కలిసి కొత్తగూడెంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లో ఐక్య క్రైస్తవ సంఘాలు సంయుక్తంగా కలిసి నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. ఆదివారం నిర్వహించనున్న ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రతీ ఒక్కరికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, వివిధ చర్చీ పాస్టర్లు భీమాల అభిజిత్, ఫాదర్ జయ ఆనంద్, పాస్టర్లు విజయశరత్, విజయ్‌కుమార్, సందీప్, రవి విక్టర్ పాల్, కమిటీ, సంఘ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు తక్కువ ఇస్తే ప్రజలకు జవాబు చెప్పలేం..

అవగాహన సమావేశంలో అధికారులను నిలదీసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

ఇల్లెందు టౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అవగాహన సమావేశంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మున్సిపల్ అధికారులను నిలదీశారు. శనివారం పట్టణంలోని 24వార్డులతో కూడిన ఇందిరమ్మ కమిటీ సభ్యుల అవగాహణ సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్ సీహెచ్. శ్రీకాంత్, మేనేజర్ అంకుషావళి మున్సిపాలిటీకి కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల వివరాలను ప్రకటించే క్రమంలో అధికార పార్టీకి చెందిన నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సమాచారం ఇవ్వకుండానే అవగాహన సదస్సు ఏర్పాటుచేయడం సరికాదని కమిషనర్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్యేతో మాట్లాడానని.. సమాచారం పీఏకు ఇవ్వడం జరిగిందని కమిషనర్ ప్రకటించారు. అనంతరం సభలో వార్డుల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ప్రకటించగా వార్డులవారీగా అతి తక్కువ ఇళ్లను కేటాయించారంటూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులను నిలదీశారు. అధికార పార్టీ నాయకులు ఉన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులే అధికారులను నిలదీయడం చర్చనీయాంశంగా మారింది.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే జారే

దమ్మపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలకు ఇందిరమ్మ గృహాలను ప్రభుత్వం మంజూరు చేయటం జరుగుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. గండుగులపల్లి క్యాంపు కార్యాలయం వద్ద ఇందిరమ్మ గృహాల నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక విధానం నియోజకవర్గ స్థాయి సమావేశం పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఐదుమండలాల ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేయటం జరగుతుందన్నారు. ఏమైన సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వానికి తనకు చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరించవద్దని ఎమ్మెల్యే సున్నితంగా మందలించారు.

జేఈఈ ఫలితాల్లో 'లిటిల్ ఫ్లవర్స్' ప్రతిభ



తబస్సుమ్ శ్రీతేజ జాహ్నవి

భద్రాచలం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ ఫలితాలలో భద్రాచలం పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో ఎండీ సన తబస్సుమ్ ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27851 ర్యాంకు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. అలాగే మోతూకూరి శ్రీతేజ 35828ర్యాంకు, కవురు జహ్నవి ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 44598 ర్యాంకు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు, ఉపాధ్యాయ సిబ్బంది ఎండీ బషీర్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పర్యవేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి ఏడాది జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని అన్నారు. ఈ ఫలితాలతో తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

జూలూరుపాడు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): వేసవిలో ఎండల తీవ్రత రోజురోజుకి పెరుగుతుండటంతో నర్సరీలలో పెంచుతున్న మొక్కలు ఎండిపో కుండా జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో బి.నాగలక్ష్మీ సూచించారు. శనివారం ఆమె వెంగన్నపాలెం నర్సరీ, జూలూరుపాడు అటవీ నర్సరీలను సందర్శించారు. నర్సరీలలో పెంచుతున్న మొక్కల వివరాలను అడిగి తెలుసు కున్నారు. వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. అడవి జాతి మెక్కలను పెంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆమె ఎంపీడీవో కార్యాల యాన్ని సందర్శించి రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన ధరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి, ఎంపీఓ తులసీరాం, సూపరిటెండెంట్ తాళ్లూరి రవి, ఈజీఎస్ ఏపీవో రవి, కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గోదావరిలో మునిగి బాలుడు మృతి

భద్రాచలం, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి బాలుడు మృతి చెందిన విషాద ఘటన శనివారం భద్రాచలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...భద్రాచలం పట్టణంలోని ముదిరాజ్‌బజార్‌కు చెందిన హర్షవర్ధన్(15) తన కుటుంబసభ్యులతో కలిసి శనివారం స్మశానవాటిక సమీపంలో ఉన్న గోదావరిలో దుస్తులు ఉతికేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో గోదావరిలో స్నానానికి దిగగా లోతు అంచన వేయలేక మునిగి పోయాడు. గమనించిన కుటుంబసభ్యులు రక్షించే ప్రయత్నం చేసిన ఫలితం లేదు. సమాచారం తెలుసుకున్న గజ ఈతగాళ్లు ఘటన స్థలానికి చేరుకుని బాలుడు మృతదేహన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

రోడ్డు ప్రమాదంలో వాహనదారుడు మృతి

బూర్గంపాడు, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ముందుగా వెళ్తున్న ఎడ్ల బండిని తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారుడు వెనుక నుంచి ఢీకొట్టగా వాహనదారుడు మృతి చెందాడు. ఈ ప్రమాద ఘటన శనివారం బూర్గంపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... ఏపీలోని కుక్కునూరు మండలం సీతారామనగరం గ్రామానికి చెందిన కొమ్ము నాగేశ్వరరావు (44), అతని భార్య రాజేశ్వరితో కలిసి బూర్గంపాడు మండల పరిదిలోని సారపాకలో గల బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై సారపాక నుంచి ఇంటికి వెళుతున్న క్రమంలో బూర్గంపాడులోని కొల్లు చెరువు సమీపంలో ముందుగా వెళ్తున్న ఎడ్ల బండిని ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు క్షతగాత్రుడిని 108ద్వారా భద్రాచలం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్యకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి కుమారుడు కుస్వంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

పినపాక, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులోని పెట్రోల్‌బంక్ ఎదురుగా శనివారం తెల్లవారుఝమున గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో వృద్ధుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సీతారాంపురం గ్రామానికి చెందిన కోడిరెక్కల నర్సింహారావు (60) సీతారామపురం గ్రామం నుంచి క్రాస్ రోడ్డు వస్తున్న క్రమంలో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. ఈ మేరకు ఏడూళ్ల బయ్యారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

463 కేజీల గంజాయి పట్టివేత

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా నుంచి అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ నిషేదిత గంజాయిని శనివారం అశ్వారావుపేట పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం రాత్రి జరిగిన విలేకర్ల సమావేశంలో సీఐ కరుణాకర్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రాలోని విజయనగరం ప్రాంతం నుంచి మధ్యప్రదేశ్‌లోని అఘర్ మాల్వా ప్రాంతానికి అక్రమంగా గంజాయిని తరలిస్తున్నారు. సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో జంగారెడ్డిగూడెంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి తరలిస్తున్న లారీ పట్టుబడింది. లారీని తనిఖీ చేయగా అందులో 463.740 కిలోల గంజాయిని 216 ప్యాకెట్లుగా చేసి తరలిస్తున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.2,31,87,00లుగా ఉందని తెలిపారు. గంజాయిని తరలిస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రం అఘర్‌మాల్వా జిల్లాకు చెందిన ముఖేశ్ సూర్యవంశీ, రాజేశ్ గుర్జార్, సాలగ్రామ్ అనే వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అయితే వీరు ముగ్గురు కూడా రూ.5లక్షలకు డీల్ చేసుకుని గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ యయాతిరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు: ఎమ్మెల్యే



మధ్యాహ్న భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

అశ్వారావుపేట/రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏటా వేల కోట్లను ఖర్చు చేస్తుందని, అశ్వారావుపేట నియోజకవర్గంలో తన మొదటి అంశం విద్యేనని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. అశ్వారావుపేటలో శనివారం పలు పాఠశాలల్లో ఇందిరమ్మ బడిబాటను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో వివిధ గ్రాంట్ల ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. ఇంకా చేపట్టాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో సమస్యలను అడిగి తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాలుగు పాఠశాలల్లో రూ.20లక్షలతో చేపట్టే ప్రహరీ నిర్మాణాలను ప్రారంభించారు. అశ్వారావుపేటలో చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పలు పాఠశాలల్లో నూతనంగా చేరిన చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రదీప్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంఈవో ప్రసాద్‌రావు, తహసీల్దారు కృష్ణప్రసాద్, ఐబీ డీఈఈ కృష్ణ, ఏఈ కృష్ణ, పీఆర్ ఏఈ అక్షిత, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ సలీం, ఏఈ సంతోష్, ఆర్ఐ కృష్ణయ్య, మండల అధ్యక్షులు రాంబాబు, పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, నాగకిషోర్, ఫణి, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి ఒక్కరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం అశ్వారావుపేట, కోయరంగాపురంతో పాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక సీమంతాలు నిర్వహించారు.
చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. కోయరంగాపురంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా సీమంతాల కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో సీడీపీవో ముత్తమ్మ, సూపర్‌వైజర్ సౌజన్య, పోషణ అభియాన్ బీసీ శ్రీకాంత్, ఏఎన్ఎం స్వరూప, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సన్నబియ్యం' సర్కారుకు సవాలే: కూనంనేని



సన్నబియ్యం భోజనం చేస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం సర్కారుకు సవాలేనని, అయినప్పటికీ పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పాల్వంచ బాపూజీనగర్‌లోని లబ్ధిదారు షేక్ బాబా ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల నిర్వహణను అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, మునిసిపల్ కమిషనర్ సుజాత, పట్టణ అదనపు ఎస్ఐ రాఘవయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే సహించేది లేదు..

మునిసిపాలిటీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సహించేదిలేదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. శనివారం మునిసిపల్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిష నర్ సుజాత, డీఈ మురళి, ఏఈ రాము, గుత్తేదారులు పాల్గొన్నారు.

ముత్తినేని మృతి బాధాకరం..

పాల్వంచటౌన్: కేటీపీఎస్ విశ్రాంత ఉద్యోగి ముత్తినేని నాగేశ్వరరావు మృతి బాధాకరమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముత్తినేని నాగేశ్వరరావు ఇంటికి శనివారం వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుమా రుడు ముత్తినేని శ్రీనివాసరావును పరామర్శించి, వారి కుటుంబ స భ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, గిరి, జమల య్య, చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలలో పూర్తి ఏర్పాట్లు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు ఏర్పాటుచేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ డీఎస్. చౌహన్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్నబియ్యం పంపిణీ, తాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఇందులో యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8,329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరిధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండ కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు, జిల్లా నీటి పారుదలశాఖ ఈఈ అర్జున్‌రావు, మిషన్ భగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని, పౌరసరఫరాలశాఖ అధికారులు త్రినాథ్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలకు ఆదేశం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊట్లపల్లి పంచాయతీ కార్యదర్శి రజనిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులకు సూచించారు. దీంతో జిల్లా అధికారులు శాఖాపరమైన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తన పర్యటనలో భాగంగా ఊట్లపల్లి పాఠశాలకు వచ్చారు. ఇదే సమయంలో గ్రామస్తులు తమ పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఎటువంటి పనులు చేయటంలేదని, ఏదైనా సమస్యను తెలిపినా పట్టించుకోవటంలేదని ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పర్యటన ఉన్నా విధులకు రాలేదని తెలిపారు. ఏదైనా పని చేయమంటే సమాధానం కూడా చెప్పటంలేదని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే జారే అక్కడే ఉన్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌ను అడగగా తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే విధులకు గైర్హాజరయ్యారని తెలిపారు. దీంతో ఎమ్మెల్యే జారే డీపీవో చంద్రమౌళితో ఫోన్‌లో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి పనితీరు బాగాలేదని, తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘటనపై డీపీవో ఆదేశాలపై పంచాయతీ కార్యదర్శి రజనిపై చర్యలకు నివేదికను పంపామని తెలిపారు. నివేధిక ఆధారంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలి



కరకగూడెం, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డు సవరణలు రద్దు చేయాలని వక్ఫ్ ఆస్తులు ముస్లింల వారసత్వ సంపద అని కరకగూడెం ముస్లిం మైనార్టీ సంఘం నాయకులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, షేక్ సోందుపాషా తెలిపారు. శనివారం వక్ఫ్ ఆస్తుల పవిత్రతను కాపాడాలని కరకగూడెంలో ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కమిటీ కన్వీనర్ కొమరం కాంతారావు ముస్లింల ర్యాలీకి మద్దతు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వట్టం కాంతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ సజ్జాద్ హుస్సేన్, పఠాన్ యాకుబ్ ఖాన్, అక్బర్ ఖాన్, రఫీ, ఖలీల్, షేక్ యాకుబ్, గయాస్, సయ్యద్ అన్వర్, షేక్ అజ్జు, ఇలియాజ్, రియాజ్, ఎండీ ఖయ్యూమ్ పలు మస్జిద్‌ల మౌలిసాబ్‌లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సుద్దగోతులగూడెంలో గుప్తనిధుల తవ్వకాలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండరెడ్ల గ్రామం సుద్దగోతులగూడెంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుప్తనిధుల తవ్వకాలు కలకలం రేపాయి. గ్రామస్థులు వెంబడించటంతో తవ్వకాల కోసం వచ్చిన వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సుద్దగోతులగూడెం గ్రామానికి పక్కనే గల ఓ జీడితోటలో శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటల సమయంలో నలుగురు వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టారు. తవ్వకాలు చేపట్టే ప్రాంతంలో వివిధ రకాల పూజలు చేసి పనులు సాగిస్తున్నారు. ఇదే తరుణంలో గ్రామానికి చెందిన ఓవ్యక్తి తన పశువులు ఇంటికి రాకపోవటంతో వాటికి వెతకటానికి బయటకు వెళ్లాడు. జీడితోటలో లైట్లు వేసుకుని తవ్వకాలు జరుపుతున్నట్లుగా గుర్తించిన సదరు వ్యక్తి గ్రామంలోకి వచ్చి విషయాన్ని తెలిపాడు. దీంతో ఒక్కసారిగా ఆందోళన చెందిన గ్రామస్థులు పెద్ద ఎత్తున తవ్వకాల ప్రదేశం వద్దకు వెళ్లారు. గ్రామస్థులను చూసిన గుర్తుతెలియని వ్యక్తులు అక్కడ నుంచి పరారయ్యారు.

అయితే ఇతర ప్రాంతం నుంచి వలస వచ్చి గ్రామంలో ఉంటున్న ఓ వ్యక్తి ద్వారా ములకలపల్లి ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కలిసి తవ్వకాలు జరిపినట్లుగా సమాచారం. తవ్వకాలు జరిపిన ప్రదేశంలో వివిధ రకాల పూజలు చేసి ఉండటంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. విషయాన్ని పోలీసులకు తెలపగా సంఘటన ప్రదేశాని చేరుకుని వివరాలు సేకరించారు. గుప్తనిధుల తవ్వకాలు ఆప్రాంతంలో కలకలం రేపాయి. ఏ గ్రామంలో చూసినా గుప్తనిధుల తవ్వకాలే చర్చించుకున్నారు.

తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

బోనస్ కోసం దళారులతో కుమ్మక్కవుతున్న మిల్లర్లు

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఫోన్‌లో వివరించిన తుమ్మల



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న తుమ్మల

దమ్మపేట, ఏప్రిల్ 19(ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలుకు తరుగుపేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కొందరు మిల్లర్లు ధాన్యం బోనస్ కోసం దళారులతో కుమ్మక్కై అవతవకలకు పాల్పడుతున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇదే సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందేమో పరిశీలించాలని పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డికి వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కల్లూరు, తల్లాడ, దమ్మపేట, అశ్వారావుపేట మండలాలకు చెందిన పలువురు రైతులు శనివారం మర్యాదపూర్వకంగా గండుగులపల్లిలోని ఆయన నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలను రైతులు తుమ్మల దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల సమస్యలతో పాటు ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలలో ఒక మిల్లర్ అవతకలకు పాల్పడ్డాడని, ఆ అంశాన్ని కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తుమ్మల కోరారు. మంత్రి తుమ్మల చెప్పిన పలు సమస్యలను పరిశీలించి తగుచర్యలు తీసుకునేందుకు సూచనలు ఆదేశాలు జారీ చేస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

ట్యాంక్ నిర్మాణానికి పాయం శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు , ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని శివలింగాపురం గ్రామంలో నూతనంగా మూడు కోట్ల రూపాయల నిధులతో నిర్మించనున్న 16లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మణుగూరు మునిసిపాలిటీ ప్రాంతవాసుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడుకొట్ల రూపాయాలను మంజూరు చేసిందన్నారు. త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు తాగు నీటినందించాలని కమిషనర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కమిషనర్ ప్రసాద్, నాయకులు నవీన్, సైదులు పాల్గొన్నారు. ఇదే గ్రామంలో ఉన్న నూతన రామాలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి సీతారాములకు ప్రత్యేక పూజల్ని చేశారు.

శాంతి నగర్ అలుగు ప్రాంత పరిశీలన

మండలంలోని పగిడేరు గ్రామ పంచాయతీలో గల శాంతినగర్ అలుగు ప్రాంతాన్ని ఎమ్మెల్యే పాయం సందర్శించారు. ప్రతి ఏటా ఇక్కడ వరదలకు జనావాసాల్లోకి నీరు చేరుకుంటుడటంతో ఈ ప్రాంతాన్ని ఇరిగేషన్ అధికారులతో కలసి సందర్శించి చేపట్టాల్సిన పనులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఐబీ డీఈ రమేష్, కాంగ్రెస్ నాయకులు నవీన్, గాండ్ల సురేష్, శివ సైదులు, స్థానిక పగిడేరు, శాంతినగర్ వాసులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాకే ఓసీలు ఏర్పాటు చేయాలి

మణుగూరుటౌన్, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): నిర్వాసితుల సమస్యలు పరిష్కరించిన తర్వాతలే ఓసీలను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలను చేపట్టాలని సీపీఐ రాష్ట్ర నేత అయోధ్య స్పష్టం చేశారు. శనివారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మణుగూరు మునిసిపాలిటీ పరిధిలోని మణుగూరు ఓసీ వల్ల సమీపంలోని రాజుపేట విఠల్ రావునగర్, పాత మణుగూరు పరిసర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తాగే నీరు కూడా కలుషితంగా మారి ఇంటిళ్లపాదీ ఆనారోగ్య పీడితులు అవుతున్నారని, ఇందులో చిన్నారులు కూడా లేకపోలేదన్నారు. కలెక్టర్ వెంటనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. సమావేశంలో నాయకులు పుల్లారెడ్డి, కామిశెట్టి రామారావు, జంగం మోహన్ రావు, మున్నా లక్ష్మికుమారి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జై బాపు.. జై భీం.. జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మట్లాడుతూ బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌చే రచించబడిన రాజ్యాంగాన్ని ఎవరు మర్చలేరని గుర్తు చేశారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జై బాపు.. జై భీం.. జై సంవిధానం లక్ష్మీదేవిపల్లి మండల ఇన్‌చార్జ్ దల్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి, కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్‌రావు, పాపారావు, శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌసపాషా, బలరాంనాయక్, బండ వెంకటేశ్వర్లు, శేఖర్, శ్రీను, ఈశ్వర్, తరాలకుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, వెంగళరావు, సతీస్, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, అంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

భద్రాచలం, ఏప్రిల్ 19(అంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రటరీ, భద్రాచలం నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీం, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర పాత మార్కెట్ మహత్మగాంధీ కూడలి నుంచి అంబేద్కర్ కూడలి చేపట్టారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడారు.

టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, సత్యాలు, సాంబశివరావు, శ్రీనివాసగౌడ్, విజయ్, వెంకటరెడ్డి, నవాబ్, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.